ఏనుగుల దాడిలో పంటలు ధ్వంసం

ఏజెన్సీలో సంచరిస్తున్న ఏనుగులు

ప్రజాశక్తి- కురుపాం (పార్వతీపురం మన్యం)

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం తిత్తిరి పంచాయతీలో గిరి శిఖర గ్రామాలైన తులసి, సిడిగూడ, పులిపుట్టి, టోంపలపాడు పరిసర గ్రామాల్లో మంగళవారం నాలుగు ఏనుగుల గుంపు సంచరించింది. గిరిజన రైతులు సాగు చేస్తోన్న మొక్కజొన్న, వరి, అరటి పంటలను ధ్వంసం చేసింది. దీంతో, బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం కుంకీ ఏనుగులను తీసుకొచ్చి ఈ ఏనుగులను దూర ప్రాంతాలకు తరలిస్తామని ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చి తమ పంటలకు, ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు.

మొక్కజొన్న రైతు అతలాకుతలం

- వర్షాలతో అష్టకష్టాలు
- కొనుగోలు కేంద్రాల్లేక దిగాలు
- ప్రయివేటు వ్యాపారులకే అమ్ముకోవాల్సిన దుస్థితి

ఆరబెట్టిన మొక్కజొన్న వర్షానికి తడవకుండా టార్పన్లు కప్పుతున్న రైతులు

ప్రజాశక్తి- పార్వతీపురం

పార్వతీపురం మన్యం జిల్లాలో మొక్కజొన్న రైతులు అతలాకుతలమవుతున్నారు. అకాల వర్షాలతో అష్టకష్టాలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లేక దిగాలు చెందుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయివేటు వ్యాపారులకే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. క్వింటాలుపై రూ.500 వరకు నష్టానికి విక్రయించాల్సి వస్తోంది. జిల్లాలో వేలాది ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరుగుతోంది. ఏడాదికి మూడు పంటల చొప్పున రైతులు సాగు చేస్తున్నారు. దిగుబడైన మొక్కజొన్న గింజలను బాగా ఆరబెట్టి అమ్మాల్సిన పరిస్థితి ఉండడంతో రైతులు పడుకుల, రోడ్ల పక్కన ఆరబెడుతున్నారు. వర్షాలు పడుతుండడంతో ఆరబెట్టిన జొన్న గింజలు తడిసిపోయే పరిస్థితి నెలకొంది. జిల్లాలోని 15 మండలాల్లోనూ మొక్కజొన్న సాగు విస్తారంగా జరుగుతోంది. మెట్ట భూముల్లో ఎక్కువగా ఈ పంటనే పండిస్తున్నారు. దిగుబడులు ఆశాజనకంగా ఉండడంతో రైతులు దీనివైపు మొగ్గు చూపుతున్నారు. సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల్లో విస్తారంగా సాగు చేస్తున్నారు. ఇప్పటికే మొక్కజొన్న దిగుబడి వచ్చింది. అమ్మకానికి రైతులు సిద్ధం చేస్తున్నారు. పండిన పంటను ఇళ్లల్లో నిల్వ చేసుకోలేక రైతులు ఆరుబయట ప్రదేశాల్లో టార్పాలిన్లు కప్పి దాచుకోవాల్సి వస్తోంది. ఆకస్మిక వర్షాలకు జొన్నలు తడిసిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆరుబయట ఎండబెట్టిన జొన్నలు కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు.

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.2,400 ఉన్నప్పటికీ కొనుగోలు చేసే నాధుడు లేరు. దీంతో, రైతులు తక్కువ ధరకు ప్రయివేటు వ్యాపారులకు విక్రయించాల్సి వస్తోంది. నాణ్యత, తేమ శాతం వంటి కారణాలను సాకుగా చూపి వ్యాపారులు వారికి నచ్చిన వరకు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పంట దిగుబడి ఎక్కువగా ఉండడంతో వ్యాపారులు క్వింటాలు జొన్నలు సుమారు రూ.2 వేలకే కొనుగోలు చేస్తున్నారు. నిల్వ చేసుకునే సామర్థ్యం లేకపోవడంతో రైతులు నష్టానికైనా వ్యాపారులకే అమ్ముతున్నారు.

కొనుగోలు కేంద్రాలేవీ?

జిల్లాలో విస్తారంగా మొక్కజొన్న సాగు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. జిల్లాలో వరి తర్వాత ఎక్కువగా పండించే పంట మొక్కజొన్న అయినప్పటికీ మార్కెటింగ్ శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, గిట్టుబాటు ధర కల్పించాలని మొక్కజొన్న రైతులు కోరుతున్నారు.

బ్రహ్మచారిణి అలంకారంలో అమ్మవారు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలంలో దసరా మహోత్సవాలు రెండోరోజుకు చేరుకున్నాయి. మంగళవారం శ్రీ భ్రమరాంబ దేవి బ్రహ్మచారిణి అలంకారంలో అమ్మవారిని అలంకరించారు. ఉత్సవాలలో స్వామి అమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహన సేవలలో భాగంగా సాయంత్రం మయూరవాహన సేవను నిర్వహించారు. గ్రామోత్సవంలో పలు జానపద కళాకారుల ప్రదర్శనలు అలరించాయి. అలాగే ఆలయ దక్షిణ మాఢవీధిలో నిత్య కళారాధన వేదిక వద్ద యాత్రికుల కోసం పలు ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

IN THE COURT OF THE MVACT CUM II ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P.No. 534 OF 2025

Between:
G. Satyanarayana and another ...Petitioners
AND
Jasti Daniel and Others ...Respondents

To,
Res-No.3:
V. Bhanuprakash, S/o. Venkateswara Rao, Aged: Major, Occ: Driver, R/o. Nirmala College, Atmakur, Mangalagiri, Guntur District-522503.

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the death of by name Gelli Gowtham Kutumba Rao in a motor vehicle accident which occurred on 25-12-2024 under the limits of **P.S. Dwaraka Thirumala.**

The above case is posted to **24-10-2025 at 10.30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an Advocate, else the case will be decided exparte.

[BY ORDER OF THE COURT]

Sd/- **K. ANAND REDDY, D. VENKAT RAMANA,** Advocates, Counsel for the Petitioners,
Off: Flat No. 212, Jamuna Towers, Opp:Yashoda Hospital, Malakpet, Hyderabad-500036.
Cell: 9848052455, 9848051707

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I, TRIVENI COMPLEX, ABIDS: AT: HYDERABAD
S.A. No.4 OF 2023

Between:
M/s. Crosol Crop Care Pvt Ltd., ...Applicants
And
Bank of India ...Respondent

SUMMONS

To
2. Mr. Koteshwara Chary Tangalapelli, S/o. Narasimha Chary Thangalapelli, Aged Major, Gender: Male, R/o. H.No. 10-9-178, Girmajipet, Warnagal, Telangana- 506002,
3. Mr. Gatta Ravi Teja, S/o. Gatta Kotaiah, Aged Major, Gender: Male, R/o. 7-17, Vruksha Nagar 3, Vedullapalli, Near Government Hospital, Bapatla West (Rural), Bapatla Guntur, Andhra Pradesh - 522101
4.Mr. Basireddy Sreekanth Reddy, S/o. Basireddy Narayana Reddy, Aged Major, Gender: Male, R/o/ 0-0, Thellagudla palli, Devalampeta post, Vedurukuppam Mandal, Bommaiahpalle, Chittoor, Andhra Pradesh - 517167
Respondent No. 2 to 4

Whereas, the Applicants filed the above SA under Sect.17 of SARFAESI Act, 2002, for various reliefs made there under and you were made party to the SA as Respondent No.2 to 4 by the applicants .The Hon'ble Tribunal has ordered Notice to you by way of Paper publication and posted the matter to 09-10-2025, as such you shall be present on **09-10-2025 at 10.30 AM** before the Hon'ble Debts Recovery Tribunal-1, Hyderabad, either in person or through an Advocate failing which the matter will be decided in your absence.

(BY ORDER OF THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-1, HYDERABAD)
MUKESH SHARMA, ADVOCATE
Flat No. 402, Soundarya Apartments, Street No. 8, Howard Public School Lane, Himayathnagar, Hyderabad-500029.
Ph. No: 9849228048
Email: tivarimukesh@gmail.com

డప్పులతో దద్దరిల్లిన కర్నూలు కలెక్టరేట్

- కళాకారులకు రూ.ఏడు వేల పింఛను ఇవ్వాలి : ఆనంద్ బాబు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

తమ సమస్యలు పరిష్కరించాలని డప్పు కళాకారులు డప్పులు వాయించడంతో కర్నూలు కలెక్టరేట్ దద్దరిల్లింది. మంగళవారం ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.భాస్కర్ అధ్యక్షత వహించారు. ఎపిడికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డి.ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి బి.కరుణాకర్ మాట్లాడారు. పింఛను నమోదు వయస్సును 45 ఏళ్లకు తగ్గించాలన్నారు. తరతరాలుగా అంటరానితనాన్ని, అవమానాన్ని భరిస్తూ సమాజానికి ఉపయోగపడే సాంప్రదాయ కళ డప్పు కళ అని పేర్కొన్నారు. పింఛను రూ.ఏడు వేలకు పెంచాలని కోరారు. మూడు సెంట్ల ఇంటి స్థలమిచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. డప్పు కళాకారునికి డప్పు, గజ్జలు, డ్రస్సు ప్రభుత్వమే ఇవ్వాలని కోరారు. అనంతరం డిఆర్ఒ వెంకటనారాయణమ్మకు వినతిపత్రం అందజేశారు. కెవిపిఎస్ నాయకులు విజయమ్మ, ఏసురాజు, ఆనంద్, దస్తగిరి, కౌతాళం మండల నాయకులు తాయప్ప, గోనెగండ్ల మండల అధ్యక్షులు మాణిక్యం, నందవరం మండల కార్యదర్శి చిన్నరాజు, మంత్రాలయం మండల కార్యదర్శి మారెప్ప, జిల్లా నాయకులు అంజి, సురేష్, కోసిగి మండల కార్యదర్శి హనుమంతు, పెద్ద హనుమంతు, కర్నూలు మండల అధ్యక్ష కార్యదర్శులు ఏసన్న, వెంకటేశ్వర్లు, ఓర్వకల్లు మండల కార్యదర్శి రామకృష్ణ, క్రిష్ణగిరి మండల నాయకులు మాదన్న, కల్లూరు మండల కార్యదర్శి గోపాల్ పాల్గొన్నారు.

సత్యేంద్ర జైన్‌కు షాక్

- మరో రూ.7.44 కోట్ల ఆస్తులను జప్తు చేసిన ఇడి

న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సత్యేంద్ర జైన్‌తో సంబంధం ఉన్న కంపెనీల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మనీలాండరింగ్ చట్టం కింద జప్తు చేసింది. తాజాగా అటాచ్ చేసిన ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.7.44 కోట్లు ఉంటుందని అంచనా. సత్యేంద్ర జైన్, ఆయన సతీమణి పూనమ్ జైన్‌తో సహా ఇతరులుపై ఆదాయానికి మించి ఆస్తులు కేసును ఇడి విచారిస్తోంది. 2018లో సత్యేందర్ జైన్ యాజమాన్యంలోని, నియంత్రణలో ఉన్న కంపెనీలకు చెందిన రూ.4.81 కోట్ల విలువైన స్థిరాస్తులను ఇడి తాత్కాలికంగా జప్తు చేసింది. ఈ కేసులో సమాచారాన్ని ఇడి సిబిఐతో పంచుకుంది. ఈ సమాచారం ఆధారంగా సిబిఐ కేసును మరింత దర్యాప్తు చేసింది. ఢిల్లీ మంత్రిగా ఉన్న కాలంలో సత్యేంద్ర జైన్ సంపాదించిన ఆస్తులను వివరిస్తూ అనుబంధ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. ఆ అనుబంధ ఛార్జ్ షీట్ తర్వాత ఇడి రూ.7.44 కోట్ల విలువైన స్థిరాస్తులను గుర్తించి అటాచ్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు ఇడి మొత్తం రూ.12.25 కోట్లు అటాచ్ చేసింది. ఈ కేసులో ఇడి త్వరలోనే అనుబంధ ప్రాసిక్యూషన్ ఫిర్యాదు దాఖలు చేయనున్నది.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చీరాల బ్రాంచ్-01009, పుటుకూరి బిల్డింగ్, దర్బార్ రోడ్డు, చీరాల, బాపట్ల జిల్లా-523155.

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు

(I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీమతి చందు స్నేహ శ్రీ, తండ్రి : శ్రీనివాసరావు, భర్త : దేవిరెడ్డి నారాయణ, ఫ్లాట్ నెం.105, మిల్టన్ అవెన్యూ, E61bn ఈస్ట్‌హామ్ కింగ్‌డమ్, లండన్, యునైటెడ్ కింగ్‌డమ్-E61bn, యు.కె., మరొక చిరునామా : శ్రీమతి చందు స్నేహ శ్రీ, తండ్రి : శ్రీనివాసరావు, భర్త : దేవిరెడ్డి నారాయణ, డి నెం.1-148, శివాలయం వీధి, పొన్నూరు మండలం, కొండముడి, పొన్నూరు, గుంటూరు (జిల్లా)-522341, ఆంధ్రప్రదేశ్. మరొక చిరునామా : శ్రీమతి చందు స్నేహ శ్రీ, తండ్రి : శ్రీనివాసరావు, భర్త : దేవిరెడ్డి నారాయణ, డి నెం.1-633, అవనిగడ్డ, గన్నవరం, కృష్ణ (జిల్లా)-521121, ఆంధ్రప్రదేశ్. మరొక చిరునామా : శ్రీమతి చందు స్నేహ శ్రీ, తండ్రి : శ్రీనివాసరావు, భర్త : దేవిరెడ్డి నారాయణ, డి నెం.7-71, మున్నంవారిపాలెం, వార్డ్ నెం.21, బాపట్ల, బాపట్ల (జిల్లా)-522101, ఆంధ్రప్రదేశ్.
హామీదారు : శ్రీమతి దేవిరెడ్డి సీతమ్మ, భర్త : రవిబాబు, డి నెం.1-148, శివాలయం వీధి, పొన్నూరు, మండలం, కొండముడి, పొన్నూరు, గుంటూరు (జిల్లా)-522341, ఆంధ్రప్రదేశ్
NPA: EB-RLMS HOME LOAN-NRI A/c No: **43454989643**

(II) బకాయి మొత్తం: తేది.18.09.2025 నాటికి మొత్తం రూ.51,14,485/- (అక్షరాల యాభై ఒక్క లక్షల పద్నాలుగు వేల నాలుగు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) + పైన పేర్కొన్న మొత్తానికి కాంట్రాక్టపల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీతో కలిపి ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, మొ॥వితో కలిపి చెల్లించవలెను. (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో తీసివేయబడును)

(III) డిమాండ్ నోటీసు తేది: 18.09.2025 NPA తేది: 17.09.2025

షెడ్యూలు ఆస్తి వివరములు

శ్రీమతి చందు స్నేహ శ్రీ, భర్త : దేవిరెడ్డి నారాయణ గారి పేరున ఉన్న ఆస్తి రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.257/2025, తేది.10-01-2025, రిజిష్టర్డ్ ఎస్.ఆర్.ఓ బాపట్ల

బాపట్ల జిల్లా, బాపట్ల సబ్-రిజిష్టర్డ్ ఆఫీస్, బాపట్ల మున్సిపాలిటీ, వార్డు నెం.23, వెస్ట్ బ్లాక్ నెం.7, మున్నంవారిపాలెం డి నెం.W.B.7-71, అసెస్‌మెంట్ నెం.1019018396 నందు విస్తీర్ణం 100.34 చ॥గ॥లు (లేదా) 84.28 చ॥మీ॥లులోని స్థలం మరియు ఆర్.సి.సి. రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ & మొదటి అంతస్తు భవనం మాత్రమే. హద్దులు : తూర్పు : దోప శారద దేవి గారి ఇంటి స్థలం, దక్షిణం : ఎమ్. చలపతి రావు గారి ఇంటి స్థలం, పడమర : అంకె యేసమ్మ గారి స్థలం, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు.

పై హద్దుల యందు విస్తీర్ణం 100.34 చ॥గ॥లు (లేదా) 84.28 చ॥మీ॥లులోని స్థలం మరియు ఆర్.సి.సి. రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ & మొదటి అంతస్తు భవనం మాత్రమే.

పైన చెప్పబడిన ఋణగ్రహీత/హామీదారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చీరాల బ్రాంచ్, చీరాల, బాపట్ల జిల్లా వారి నుండి ఋణము పొందియున్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారం నిరర్థక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకువారు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున, ఋణగ్రహీత/హామీదారుల సంతకములు సరిగా లేనందున పత్రికా ముఖముగా మీకు మరల నోటీసు జారీచేయడమగుచున్నది. కావున మీరు పైన పేర్కొన్న మొత్తములను ఈ పత్రికా ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ & ఇతర ఖర్చులతో కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది: 18.09.2025, ప్రదేశం: చీరాల సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శాంతి, సహకారాలకే పెద్ద పీట !

- ఎలాంటి ప్రపంచాన్ని నిర్మించుకుందామో నిర్ణయించుకోవాలి
- యుఎన్‌జిఎ సమావేశాలను ప్రారంభిస్తూ గుటెరస్ పిలుపు

న్యూయార్క్ : శాంతి, సహకారాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ పిలుపిచ్చారు. చరిత్రలో నిర్ణయాత్మక పరిస్థితులు తలెత్తినపుడు స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వుంటుందని ఆయన నేతలను కోరారు. మంగళవారం యుఎన్‌జిఎ 80 వార్షిక సమావేశాలను ప్రారంభిస్తూ ఆయన ప్రసంగించారు. గందరగోళ పరిస్థితుల సమయంలో సహకారం, అరాచకం నెలకొన్నపుడు చట్టం, ఘర్షణలపుడు శాంతికి ప్రాధాన్యతనివ్వాలని భావిస్తూ వ్యవస్థాపక సూత్రాలుగా వాటిని పేర్కొంటూ 80ఏళ్ళ నాడు ఐక్యరాజ్య సమితి ఏర్పడిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనాటి నిబద్ధతకు 'హృదయ స్పందన'వంటిది ఈనాటి అసెంబ్లీ అని ఆయన వ్యాఖ్యానించారు. నైతికతకు దిక్సూచి,అంతర్జాతీయ చట్టాలకు సంరక్షకురాలు, సుస్థిర అభివృద్ధికి ఉత్ప్రేరకం వంటిది ఐక్యరాజ్య సమితి అని నేతలకు గుర్తు చేశారు. ఎనిమిది దశాబ్దాలు గడిచిపోయాయి, కానీ మనందరం కలిసి నిర్మించుకోవడానికి ఎటువంటి ప్రపంచాన్ని ఎంచుకుందాం? అని ఆయన ప్రశ్నించారు. సరైన ఎంపికలు, నిర్ణయాలు తీసుకుంటే సరిపోదని, వాటిని ఆచరణలో పెట్టడానికి నేతలు ధైర్య సాహసాలు కూడగట్టుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో సాధారణ చర్చ ప్రారంభ మైంది. పలు దేశాల అధ్యక్షులు ప్రసంగించనున్నారు. సాంప్రదాయానుసారం తొలుత బ్రెజిల్ అధ్యక్షుడు ప్రసంగిస్తారు. ఆ తర్వాత ఈ సమావేశాలకు ఆతిథ్యమిస్తున్న దేశం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రసంగిస్తారు. మొత్తంగా ప్రపంచనేతలు పెద్ద సంఖ్యలో కొలువుదీరి వుండడంతో ఐక్యరాజ్య సమితి కేంపస్ లోపల, బయటా భద్రతను కట్టుదిట్టం చేశారు.

AXIS BANK LIMITED
రీటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్/బ్రాంచ్) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ లోన్ సెంటర్ గ్రౌండ్ ఫ్లోర్/ 16-6-238/2 వ వీధి శ్రీనివాస అగ్రహారం నెల్లూరు-524001

రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో యుటిఐ బ్యాంక్ లిమిటెడ్ గా పేర్కొనబడినది) "త్రిశూల్", సమర్తెశ్వర్ గుడి ఎదురు, లా వద్ద గార్డెన్, ఎలిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006 వద్ద దీని సమోదిత కార్యాలయం ఉంది. ఇతర ప్రదేశాలలో ఉన్న దీని శాఖా కార్యాలయం రీటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్/బ్రాంచ్) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, లోన్ సెంటర్ గ్రౌండ్ ఫ్లోర్/ 16-6-238/2 వ వీధి శ్రీనివాస అగ్రహారం నెల్లూరు-524001 యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు:-

క్ర సం.	దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారు, హామీదారుల పేరు/ చిరునామా	బాకీ రూ.లలో	తనఖాకు సమానంగా ఆఫర్ చేయబడిన ఆస్తులు మరియు స్వాధీనత తేది
1	1. మెసర్స్. గాయత్రి చిల్లీస్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహించిన యాజమాన్యం: శ్రీ.మూర్తి శ్రీనివాసరావు డోర్.నం.1-147, బాలాజి నగర్, గురజాల, గుంటూరు-522415 2.శ్రీ.శ్రీనివాసరావు S/O వెంకటేశ్వర్లు డోర్.నం.1-147, బాలాజి నగర్, గురజాల, గుంటూరు-522415 డిమాండ్ ప్రకటన తేది:- 26-06-2025 లోన్ అకౌంట్ నం. 922030040002992	రూ. 1,32,98,645/- (ఒక కోటి ముప్పై రెండు లక్షల తొంభై ఎనిమిది వేల ఆరు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)	ఆస్తి-1: షెడ్యూల:-ఎ: ఆ మొత్తం రెసిడెన్షియల్ ఆస్తి యొక్క ముక్క మరియు పార్శిల్, పల్నాడు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల ఉప-జిల్లా, గురజాల మండలం, గురజాల పంచాయితీ ఏరియా, గురజాల గ్రామం, ఎస్‌వై.నం.783/2, కవరచేయబడిన విస్తీర్ణత ఎకరాలు.1.50 సెంట్లు, ఎస్‌వై.నం.1740/5, కవరచేయబడిన విస్తీర్ణత ఎకరాలు.0.40.సెంట్లు డోర్.నం.1724/ఎ1, కవరచేయబడిన విస్తీర్ణత ఎకరాలు 0.26 సెంట్లు.అందువలన పైన పేర్కొన్న సంఖ్యలు అన్నీ ఇక ఫ్లాట్ గా కలిసిపోయాయి. అటువంటి ఒక ఫ్లాటు బేరింగ్ కవర్‌చేయబడిన విస్తీర్ణత ఎకరాలు.2.16 సెంట్లు, బ్లాక్ నం.14, దగ్గర్లో వున్న డోర్ నం.14-436, కవర్‌చేయబడిన విస్తీర్ణత 683.22 చ.గ.ల "యెనముల వారి వైభవం" అపార్ట్మెంటు యొక్క సరిహద్దులు: తూర్పు సరిహద్దు: గురజాల నుండి కారెంపుడి ఆర్ & బి రోడ్డు, 58.9 అ.గు.లు, పడమర: రాంపల్లి నాగేశ్వరరావు శాస్త్రి కు చెందిన సైటు, ఉత్తరం: గుఱ్ఱం రవీంద్రాఢ్ రెడ్డి, భవనం 104 అ.గు.లు, దక్షిణం: గుఱ్ఱం రవీంద్రాఢ్ రెడ్డి కు చెందిన సైటు 104అ.గు.లు. పైన పేర్కొన్న సరిహద్దులలోని విస్తీర్ణత 6149 చ.అ.లు లేదా 683.22 చ.గ.లు సమముగా 573.90 చ.మీ.లు, ఆర్‌సిసి నిర్మాణములతో వున్న మొత్తం నిర్మాణపు ప్రాంతం 1550 చ.అ.లు. మొత్తం కార్పెట్ ప్రాంతం 1395 చ.అ.టు మరియు మొత్త అమ్మకానికి వున్న ప్రాంతం 35.65 చ.గ.లు దానిపై అన్ని సౌకర్యాలు మరియు సదలింపు హక్కులతో షెడ్యూల్ -బి: పైన పేర్కొన్న 'ఎ' షెడ్యూల్‌లోని 35.65 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఒక అవిభక్త మరియు పేర్కొనబడని మరియు విభజింపబడని వాటా ఆస్తి మరియు దానితో పాటు ఒక ఫ్లాట్ నెం.101, ఎస్‌వై.నెం.783/2 1550 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యంతో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంది, (సాధారణ ప్రాంతంతో సహా), చెప్పబడిన "యెనముల వారి వైభవం" (శ్రీ మూర్తి శ్రీనివాసరావు పేరు మీద వున్న వైడ్ డాక్యుమెంటు నం: 2225/2022, తేదా 05.05.2022, పైన పేర్కొన్న షెడ్యూల్ 'ఎ' సైటు యొక్క సైటు వాటా గరజాల ఎస్ఆర్ఓ లో నిర్మించబడాలి. ఫ్లాట్ నెం.101 సరిహద్దుల ద్వారా సరిహద్దులుగా ఉంది తూర్పు: సాధారణ కారిడార్ మరియు మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై. పైన పేర్కొన్న సరిహద్దులలో 1550 చదరపు అడుగుల విస్తీర్ణంలో, (సాధారణ ప్రాంతంతో సహా), ఫ్లాట్ బేరింగ్ నెం. 101, గ్రౌండ్ ఫ్లోర్ ఐ.ఇ., స్టిల్ట్ పైన, గ్రౌండ్, "యెనముల వారి వైభవం" అపార్ట్‌మెంట్ యొక్క అంతస్తులతో పాటు అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులు, ఈజ్‌మెంట్స్ అపార్ట్‌మెంట్స్ మొదలైన వాటి హక్కులు, స్టిల్ట్ అంతస్తులో ఒక కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా ఆస్తి-2: పల్నాడు జిల్లా, నరసరావుపేటలో ఉన్న నివాస ఆస్తి యొక్క ఆ భాగం మరియు పార్శిల్ రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల ఉప జిల్లా, గురజాల గ్రామ పంచాయతీ, గురజాల గ్రామం ఎస్‌వై.నెం.681/1-సి-2, వార్డ్ నెం.2, బ్లాక్ నెం.1, పాత డో.నెం.1-146, ప్రస్తుత డో.నెం.1-2-39, ఆంధ్రా బ్యాంక్ బజార్, 145.39 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. శ్రీ మూర్తి శ్రీనివాసరావు పేరు మీద 145.39 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. డాక్యుమెంట్ నెం.5451/2016, తేదీ:14.09.2016 చూడండి గురజాల సోమవారపు ప్రాంతంలో మరియు సరిహద్దుగా ఉన్న కొలతల ద్వారా:తూర్పు నుండి పడమర-60.09 అ.గు.లు ; ఉత్తరం నుండి దక్షిణం-21.7 అ.గు.లు సరిహద్దులు: తూర్పు: పెనుగొండ అమృతలింగేశ్వరరావు కు చెందిన సైటు, 21.7 చ.అ.లు, పడమర: పంచాయితీ రోడ్డు, 21.6 చ.అ.లు, ఉత్తరం: రెడ్డి నాగేశ్వరరావు కు చెందిన సైటు, 60.9 చ.అ.లు, దక్షిణం: యక్కల వెంకటేశ్వర్లు కు చెందిన సైటు, 60.9 చ.అ.లు పైన పేర్కొన్న సరిహద్దుల విస్తీర్ణత 145.39 చ.గ.లు; లేదా 122.12 చ.మీ.లు ఆర్‌సిసి నిర్మాణములతో అక్కడ వున్న, గ్రౌండ్ ఫ్లోర్, 1వ అంతస్తు మరియు 2వ అంతస్తు కలిగి మొత్తం నిర్మాణపు ప్రాంతం 219.36 చ.మీ.లు, మొత్తం కార్పెట్ ప్రాంతం 197.42 చ.మీ.లు మరియు మొత్తం అమ్మకానికి వున్న ప్రాంతం 145.37 చ.గ.లు దానిపై అన్ని సౌకర్యాలు మరియు సదలింపు హక్కులతో. లాంఛనాప్రాయ నోటీసు తేది : 20/09/2025

తేది : 20.09.2025
ప్రదేశం : గురజాల
సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్నెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. శ్రీ సీలం దినేష్ కుమార్ (తనఖాదారు & ఋణగ్రహీత), తండ్రి: ప్రసాద్, డి.నెం. 7-136, 3వ అంతస్